రాగం : తాళం : గానం :
రచన : బలభద్రపాత్రుని మధు సంగీతం : కె. రామాచారి

# 87. విషయాలెన్నో

ప || విషయాలెన్నో తెలియాలంటే

తెలివితేటలు పెరగాలంటే

అజ్ఞానం పోవాలంటే చదువులు నేర్వాలి

పుస్తకాలు మన స్నేహితులు – మరువకూడదు మనమెపుడు || విషయాలెన్నో ||

చ ||1 మేధావులు తమ అనుభవాలను పుస్తకాలలో దాచారు

మహనీయులు తమ బోధనలెన్నో – గ్రంథాల్లోన వ్రాసారు

భాషాజ్ఞానం విజ్ఞానం – అలవరించేదె పుస్తక పఠనం

చదవడమన్నది మంచి గుణం – మంచి పుస్తకం మనకు వరం

చదవండీ – చదివించండీ – అది ఎంతో మంచి పనియండీ || విషయాలెన్నో ||

చ ||2 అవగాహన కలగాలంటే – ఆలోచన వికసించాలి

మంచీ చెడులూ తెలియాలంటే – వికాసమన్నది ఉండాలి

విషయాలు విశేషాలు – తెలుసుకుంటూ ఉండాలి

సమాచారమే ఉపయోగం – గ్రంథాలయమే ఆలయం

చదవండీ – చదివించండీ – అది ఎంతో మంచి పనియండీ || విషయాలెన్నో ||

చ ||2 ఆలోచనలే ఆరోగ్యంగా ఉండాలండీ ఉండాలి

సంఘానికి ఉపయోగంగా ఉండాలండీ ఉండాలి

చక్కని నడవడి పునాదిగా – నవ సమాజమే సాధ్యమండీ

వినరండీ యోచించండీ – బ్రతుకు విలువలే తెలియండీ

చదవండీ – చదివించండీ – అది ఎంతో మంచిపని యండీ || విషయాలెన్నో ||